# చరిత్ర

## సింధు నాగరికత

- ★ తొలి భారతీయ, మూలభారతీయ నాగరికత, సింధు నాగరికత
- ★ సింధు నాగరికతను నిర్మించింది – ద్రావిడులు
- ★ సింధు నాగరికత కాలం క్రీ.పూ. 2500 – క్రీ.పూ. 1750
- ★ 1921 – 22లో తొలిసారిగా సింధు నాగరికత అవశేషాలు వెలుగుచూశాయి.
- ★ 1922లో హరప్పా వద్ద దయారాం సహాని, మొహెంజొదారో వద్ద ఆర్.డి.బెనర్జీ తవ్వకాలు జరిపారు.
- ★ సింధు నాగరికత వెలికితీతకు కారకుడు – సర్ జాన్ మార్షల్.
- ★ హరప్పా, మొహెంజొదారో ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్నాయి.
- ★ హరప్పా రావి నదీతీరంలో పంజాబ్ రాష్ట్రంలోని మౌంట్ గోమరి జిల్లాలో ఉంది.
- ★ మొహెంజొదారో సింధు నది ఒడ్డున సింధు రాష్ట్రంలోని లార్ఖాన జిల్లాలో ఉంది.
- ★ కాళీభంగన్ రాజస్థాన్‌లో ఉంది. ఎ.ఘోష్ ఇక్కడ తవ్వకాలు జరిపారు.
- ★ కాళీభంగన్ అంటే కాలిన నల్లని గాజులు అని అర్థం.
- ★ మొహెంజొదారో అంటే మృతుల దిబ్బ అని అర్థం.
- ★ లోథాల్ గుజరాత్‌లో ఉంది. ఇక్కడ తవ్వకాలు జరిపించింది – ఎస్.ఆర్.రావు.
- ★ సింధు తవ్వకాల్లో బయటపడిన తొలి పట్టణం – హరప్పా
- ★ హరప్పాలో 6 చిన్న ధాన్యాగారాలు, రాయితో చేసిన గడ్డం ఉన్న పురుషుడి బొమ్మ, కార్మికుల నివాసగృహాలు, ఎక్కాగా పిలిచే ఎడ్లబండి లభించాయి.
- ★ మొహెంజొదారోలో మహాస్నానవాటిక, కంచుతో చేసిన నాట్యగత్తె విగ్రహం, అతిపెద్ద ధాన్యాగారం లభించాయి.
- ★ సింధు నాగరికత కట్టడాలన్నింటిలోకి పెద్దదైన అనేక స్తంభాలున్న సమావేశపు హాలు బయటపడిన ప్రాంతం – మొహెంజొదారో
- ★ నాగలిచాళ్ల ఆనవాళ్లు, కాలిన మసిగుడ్డ అవశేషాలు లభించిన ప్రాంతం – కాళీభంగన్
- ★ రాతివాడకం కనిపించిన ఏకైక సింధు పట్టణం – ధోలవీర
- ★ గుర్రపు ఎముకల అవశేషాలు లభించిన ప్రాంతం – సుర్కటోడా
- ★ కోటలేని ఏకైక సింధు పట్టణం – చన్హుదారో
- ★ సిరా సీసా (Ink – well) కనిపించిన పట్టణం – చన్హుదారో
- ★ పూసల పరిశ్రమ ఆనవాళ్లు లభించిన ప్రాంతాలు – లోథాల్, చన్హుదారో
- ★ వరిపంట ఆనవాళ్లు లభించిన పట్టణాలు – రంగపూర్, లోథాల్
- ★ సింధు ప్రజల ప్రధాన ఓడరేవు – లోథాల్
- ★ రక్షణ కుడ్యంగా రాతిగోడ ఉన్న ఏకైక నగరం – సుర్కటోడ
- ★ మధ్య పట్టణం ఉన్న ఏకైక నగరం – ధోలవీర
- ★ సింధు నాగరికత ప్రధానంగా పట్టణ నాగరికత
- ★ సింధు ప్రజల కుటుంబ అధిపతి – తల్లి (మాతృస్వామిక వ్యవస్థ)
- ★ సింధు ప్రజల ప్రధాన వృత్తి – వ్యవసాయం
- ★ ప్రధాన పంటలు – గోధుమ, బార్లీ
- ★ ప్రధాన దైవం – అమ్మతల్లి, ప్రధాన పురుషదైవం – పశుపతి

www.eenadupratibha.net www.eenadupratibha.net



R-17-10-17

★ ప్రపంచంలో తొలిసారిగా పత్తిని పండించింది – సింధు ప్రజలు
★ తొలిసారిగా కాల్చిన ఇటుకలను వాడింది – సింధు ప్రజలు
★ ప్రధాన వీధులు ఉత్తర, దక్షిణ దిక్కుల్లో ఉండేవి.
★ తూర్పు ఎత్తయిన ప్రాంతాల్లో ఉండే భవనాలు – ప్రభుత్వ భవనాలు
★ పశ్చిమ ఎత్తయిన ప్రాంతాల్లో ఉండేవి – కోటలు, దుర్గాలు
★ సామాన్యుల ఇళ్లు తూర్పు పల్లపు ప్రాంతాల్లో ఉండేవి.
★ సింధు పట్టణాల్లో రోడ్ల వెడల్పు (వీధుల వెడల్పు) 3 – 10 మీటర్లు
★ పెద్దవీధులు 34 అడుగుల వెడల్పుతో ఉంటే, చిన్నవీధులు 9 అడుగుల వెడల్పుతో ఉండేవి
★ సింధు ప్రజల లిపి – బొమ్మల లిపి
★ సింధు లిపి రాసే విధానం – సర్పలేఖనం
★ సింధు లిపిలో మొదటివరుస ఎడమ నుంచి కుడికి, రెండో వరుస కుడి నుంచి ఎడమకు ఉండేది (సర్పలేఖనం).
★ సింధు ప్రజలు పూజించిన జంతువు – మూపురం ఉన్న ఎద్దు
★ పూజించిన చెట్టు – రావిచెట్టు
★ పూజించిన పక్షి – పావురం
★ ఎక్కువగా ఉపయోగించిన లోహాలు – రాగి, వెండి
★ సింధు ప్రజలకు తెలియని లోహం – ఇనుము
★ భారతదేశంలో తొలిసారిగా ఇనుమును ఆర్యులు 1500 BCలో ఉపయోగించారు.
★ సింధు ప్రజలకు తెలియని జంతువు – గుర్రం
★ గుర్రం ఎముకలుగా భావిస్తున్న ఆనవాళ్లు సుర్కటోడాలో లభించాయి.
★ వీరికాలంనాటి ముద్రికలను బంకమన్ను, దంతం, స్టియటైట్‌రాయితో తయారుచేశారు.
★ సింధు ప్రజలు ఎక్కువగా మెసపటోమియా (ఇరాక్)తో విదేశీ వ్యాపారం నిర్వహించారు.
★ బంగారాన్ని కోలార్, అనంతపురం నుంచి దిగుమతి చేసుకునేవారు.
★ రాగిని రాజస్థాన్, బెలుచిస్థాన్‌ల నుంచి దిగుమతి చేసుకునేవారు.
★ వెండిని అఫ్ఘనిస్థాన్ నుంచి దిగుమతి చేసుకునేవారు.
★ తగరాన్ని బీహార్ నుంచి దిగుమతి చేసుకునేవారు.
★ పర్షియా (ఇరాన్) నుంచి పచ్చలు దిగుమతి చేసుకునేవారు.
★ సింధు, మెసపటోమియా రాజ్యాల మధ్య ప్రధాన వాణిజ్య కేంద్రం – మెలూహ
★ సింధు నాగరికత కాలం నాటి ఎద్దుబొమ్మ ముద్రిక గురించి 1875లోనే వ్యాసం రాసిన చరిత్రకారుడు – అలెగ్జాండర్ కన్నింగ్‌హాం
★ సింధు లిపి నుంచే తమిళ భాష పుట్టింది అన్నది – ఫాదర్ హీరాస్
★ సింధు లిపి నుంచే బ్రాహ్మీ లిపి పుట్టింది అన్నది – కన్నింగ్ హాం
★ ఆర్యుల దండయాత్ర వల్ల సింధు నాగరికత పతనమైందనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు – వీలర్, గోర్డన్ చైల్డ్

**సింధు నాగరికతపై రోమిలా థాపర్ వ్యక్తం చేసిన అభిప్రాయాలు:**

1) సింధు నాగరికత మూడు దశలు/అంచెలు ఉన్నాయి.

2) సింధు ప్రజలకు గుర్రం తెలియదు.

3) సింధు ప్రజలు వరిని పండించేవారు.

**రచయిత: బొత్స నాగరాజు**